మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
కావలెను
'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.
కావలసిన ప్రాంతాలు :
కరీంనగర్ జిల్లా : సైదాపూర్, గంగాధర, గన్నేరువరం, హుజురాబాద్ ఆర్.సి. రామడుగు జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలలో స్టాఫ్ రిపోర్టర్లు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక
ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.
పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076


మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
ఆదివారం | 3 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 7




## పటిష్టమైన తుది ఓటరు జాబితాను రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ డాః బి. గోపి

కరీంనగర్ బ్యూరో,సెప్టెంబర్02( మనం న్యూస్): ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాల ద్వారా పటిష్టమైన తుది ఓటరు జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి. గోపి తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రం కట్టరాంపూర్ లోని కాకతీయ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్పెషల్‌క్యాంపేయిన్ ను కరీంనగర్ ఆర్డిఓ, తహసీల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ డాః బి. గోపి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలకు చెందిన ఓటరు జాబితాను ప్రచురించగా, జిల్లాలో సవరణలు లేని తుది ఓటరు జాబితాను రూపొందించడానికి నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపేయిన్ ల ద్వారా ఓటరు జాబితాలో ఫోటోలు సరిగా రానివాటిని సరిచేయడం, మరో పోలింగ్ కేంద్రానికి బదిలీ , తప్పుల సవరణలను చేసుకోవడం గురించి బిఎల్‌ఓ లు ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు. అదే విధంగా పాఠశాలలోని 293, 294, 295 మరియు 296 పోలింగ్ కేంద్రాలలో 18 నుండి 19 సంవత్సరాల మద్య వయస్సు గల ఓటర్ల వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం పరిదిలో జాబితా నుండి తప్పిపోయిన ఓటర్లను గుర్తించి తిరిగి నమోదు చేయించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ కె. మహేశ్వర్, తహసీల్దార్ నరేందర్, ఆర్.ఐ,బి ఎల్ ఓ లు ఇతర అధికారులు పాల్గోన్నారు.

## ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



### బదావత్ సంతోష్,మంచిర్యాల జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి

మంచిర్యాల ప్రతినిధి 01, సెప్టెంబర్ : ( మనం న్యూస్ ) :2వ ఓటరు జాబితా సంక్లిప్త పునరీక్షణ కార్యక్రమం-2023లో భాగంగా భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను18 సంలు నిండిన వయస్సు అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ కోరారు. శనివారంజిల్లాలోని నస్పూర్ ఆక్స్ఫర్డ్ పాఠశాలలో 235 నుండి 238 వరకు గల పోలింగ్‌కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లాఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 18 సంలు నిండిన ప్రతి ఒక్కరు తమఓటు నమోదు చేసుకోవాలని, నూతన ఓటరు నమోదుతో పాటు ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపులకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు,తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోఅక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన అర్హత గలప్రతి ఒక్కరుమరియు ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు కూడా ఓటు నమోదు చేసుకోవాలని,దానికి గాను సంబంధిత 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు వెబ్ సైట్ లో మరియు ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా దరఖాస్తుచేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

### ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు

### అనుపురం మిడ్ మానేరులో చేప పిల్లలు వదలిన ఎమ్మెల్యే

వేములవాడ టౌన్, సెప్టెంబర్ 2, (మనం న్యూస్): మధ్య మానేరు జలాశయం (అనుపురం పాత గ్రామం)లోకి 28.50 లక్షల చేప పిల్లలను ఎమ్మెల్యే రమేష్ బాబు ప్రజా ప్రతినిధులు, మత్స్య శాఖా అధికారులతో శనివారం వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ 2022-23 సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 435 నీటి వనరులలో 1.32 కోట్లు వెచ్చించి 1.37 కోట్ల చేప పిల్లలను పంపిణీ చేసి 6,060 వేల టన్నుల ఉత్పత్తి సాధించామని, 2023-24 సంవత్సరంలో 440 నీటి వనరులలో 1.39 కోట్ల విలువ గల 1.46 కోట్ల చేప పిల్లల విడుదలతో 7,200 టన్నుల ఉత్పత్తికి ప్రణాళికలు వేయడం జరిగిందన్నారు. ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి నాకు ఒక మంచి అవకాశం లభించిందని అన్నారు. మిగిలి ఉన్న ముంపు గ్రామాల



సమస్యల పరిష్కారానికి మరో నలభై కోట్లు నిధులు మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని తెలియజేశారు.నీటి వనరులను ఎలా ఉపయోగించుకోవాలి, యువతకు ఉద్యోగ అవకాశాలు ఎలా కల్పించాలనే విషయాలు కూడా చర్చ జరిగినట్లు తెలియజేశారు. ఉత్పత్తి అయిన చేపలను ప్రాసెసింగ్ ద్వారా రాష్ట్ర, దేశ వ్యాప్తంగా మార్కెట్ చేయడానికి విజయ డైరీ మాదిరిగా విజయ ఫిషరీస్ ఏర్పాటు వుంటే బాగుంటుందన్నారు. గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు, తమ సిడిపి విధుల్లో ముంపు గ్రామాలకి అధిక ప్రాధాన్యత ఇస్తానని తెలియజేశారు. గ్రామాల ప్రజలు ముంపు మిడ్ మానెరు జలాశయాలను ఉపాధి కొరకు ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖా అధికారి శ్రీనివాస్, జెడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీపీ బూర వజ్రవ్వ, సెస్ డైరక్టర్ చరణ్ రావు, వైస్ ఎంపీపీ ఆర్సీరావు, సర్పంచ్ వెంకట రమణారావు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి



సుల్తానాబాద్,సెప్టెంబర్ 02 మనం న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విశ్వ బ్రాహ్మణులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘం నాయకులు తహసీల్దార్ మధుసూధన్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి ఆధునికి ప్రపంచంలో కార్పొరేట్ జువెల్లర్ షాపులతో స్వర్ణకారులు జీవనోపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడవలసిన పరిస్థితి నెలకొందని దాదాపు 15 కుటుంబాల వారు చేతి పని దొరకక ఆత్మహత్యలు చేసుకున్నారని స్వర్ణకారులకు పనిలేకుండా కార్పొరేట్ షాపులు తమ చేతివృత్తులను లాగేసుకుంటున్నాయని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడకుండా కార్పొరేషన్ ఏర్పాటు చేసి స్వర్ణకారులకు ఐదువేల రూపాయల పెన్షన్ వర్తింపచేయాలని అలాగే పెళ్లిళ్లలో అందించే పుస్తే మట్టెలు ప్రధానపు ఉంగరం స్వర్ణకారులే తయారు చేసే విధంగా జీవోలు జారీ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పలాస సత్యనారా యణ, ప్రధాన కార్యదర్శి కందుకూరి ప్రకాష్‌రావు,కోశాధికారి కాసర్ల రాజమౌళి, కనపర్తి భాస్కరచారి,వంగల శ్రీనివాస్,కందుకూరి ఈశ్వర చారి,పొలాస ప్రదీప్,ఆకోజి మహేందర్,ఎర్రో వేణు,రావుల రాజేందర్,మునిగింటి శ్రవణ్,చిలుముల బాలకృష్ణ,తిప్పర్తి రవీందర్,మియాపురం సదానందం తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక

### వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి



జమ్మికుంట సెప్టెంబర్ 02(మనం న్యూస్): పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్ రాజశేఖరెడ్డి అని జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ అన్నారు.జమ్మికుంట గాంధీ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా 14వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మాట్లాడుతూపేదల జీవితాలలో 108, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి వాటితో వెలుగులు నింపి సంక్షేమ రథసారథిగా తెలుగు రాజకీయాలలో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్న మహనీయుడు వైయస్ఆర్ అని అన్నారు. మాట తప్పని.. మడమ తిప్పని ఆయన నైజం ఎందరో రాజకీయ నాయకులకు పాఠ్యపుస్తకం, క్లిష్ట పరిస్థితుల్లోనూ చెదిరిపోని మీ గుండె బలం అసలు సిసలైన నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, మహమ్మద్ సజ్జు, గ్రాఖీఐ జిల్లా ఉపాధ్యక్షుడు,ఎండి ఇమ్రాన్,మాజీ మార్కెట్ డైరెక్టర్,ఎండి సలీం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎర్రం సతీష్ రెడ్డి, ముద్దమల్ల రవి, అయోధ్య గౌడ్, ఎగ్గని శ్రీనివాస్,చిట్యాల శంకర్, ప్రభుదాస్, ఎండి పర్వేజ్,చంచల శ్రీనివాస్,మేక మల్ల అశోక్,బండి శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి



ముత్తారం,సెప్టెంబర్ 02 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఆ మహానేతకు నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ రైతు శ్రేయోభిలాషి అంటే రాజశేఖర్‌రెడ్డి రైతులకు 2004 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం,రైతులకు ఒక సువర్ణ అవకాశంగా వివరించవచ్చు,అప్పటిదాకా ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం కరెంటుతో కష్టాలు చూపించింది. కరువు కాటకాలతో పకృతి కూడా సహకరించక అనావృష్టితో అల్లాడుతున్న సమయాన 2004 లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఒకే సంతకంతో రుణమాఫీ అప్పటిదాకా వ్యవసాయ మోటార్లకు ఉన్న కరెంట్ బిల్లులు బకాయిలు మాఫీ అప్పటి నుంచి ఉచిత విద్యుత్ ఇవ్వడంతో రైతులకు పెట్టుబడి భారం తగ్గింది. దాంతోపాటుగా మద్దతు ధర దాదాపుగా రెట్టింపు ధర పెరగడంతో పకృతి కూడా కొంత సహకరించడం ఉపాధి హామీ పనిలో భాగంగా చెరువులు కుంటలలో పూడిక తీతతో సాధారణ వర్షపాంతో కూడా నీటి నిలువలు పెరగడం వలన పంటలు ఎండిపోవడం కూడా కొంతమేర తగ్గాయి.పండిన పంటలు అమ్ముకోవడానికి మార్కెట్ సౌలభ్యత కూడా పెంచడం,ప్రతి గ్రామాలలో ఐకెపి సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోలుతో రైతులకు కేంద్ర మద్దతు ధరతో పాటు బోనస్‌గా 50 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తూ హామాలీ డబ్బులు కూడా ప్రభుత్వమే చెల్లిస్తూ ఉండడంతో రైతులకు ఊరట లభించింది. తద్వారా రైతు ఆత్మహత్యలు తగ్గాయి.రైతులు కూడా ఒక్కొక్క మెట్టు ఎక్కుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండోసారి రావడం రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం మరిన్ని రైతులకు మేలు చేస్తుంది. రైతులకు ఇంత మేలు జరుగుతుంది రాజశేఖర్ రెడ్డి చేస్తాడు. అనుకుంటున్న సందర్భంలో రచ్చబండ కార్యక్రమానికి వెళ్లే ప్రయత్నంలో అకాల మరణం చెందడం రైతాంగానికి తీరని లోటుగా చెప్పవచ్చు.మన ముత్తారం మండల విషయానికి వచ్చినట్లయితే శ్రీపాద టూటిఎంసి చింతల చెరువు ప్రాజెక్టు సాధనలో శ్రీధర్‌బాబు కృషితో పాటు రాజశేఖర్‌రెడ్డి తోడ్పాటుతో మెట్ట ప్రాంతమైన మన ప్రాంతం సత్య శ్యామలం చేయడంలో వారి కృషిని మరవరానిది అలాంటి మహానుభావునీ మరణం దురదృష్టకరమని మనకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా,ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ కోళ్ల విజయ్,బియ్యని రాజబాబు,జక్కుల రమేష్,సమ్మయ్య,దాసరి చంద్రమౌళి,కోళ్ల మహేష్,కళాకారులు మూగ సంపత్, ముత్తారం మండలంలోని వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు యువజన నాయకులు,సీనియర్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో విజయోత్సవ సంబరాలు



కొత్తపల్లి, సెప్టెంబర్ 02 (మనం న్యూస్): భారత దేశం అంతరిక్ష పరిశోధనలలో చరిత్ర సృష్టిస్తున్నదని మరియు అగ్రదేశాలకు ధీటుగా పయనిస్తున్నదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగాన్ని వీక్షించిన సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం అన్నిరంగాలలో అగ్రగామిగా నిలుస్తున్నదని మరియు వనరులకు కేంద్రబిందువుగా మారుతుందని చెప్పారు. విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పట్ల అవగాహన ఉండటమే గాకుండా అందులోని విషయాలను సమగ్రంగా తెలుసుకోవాలని తెలిపారు. విజయవంతం కావడంపట్ల విద్యార్థులు ఆనోందత్సహల మధ్య జాతీయపతాకాలను రెపరెపలాడించి శాస్త్రవేత్తలకు శుభాభినందనలు తెలియజేసారు. జయహెూ భారత్ జయ హెూ ఆదిత్య, జయ జయ ఆదిత్య నినాదాలతో ప్రాంగణాన్ని మారుమ్రోగించారు. ప్రత్యేక్ష ప్రసారాన్ని అందించిన యాజమాన్యానికి విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి మాజీ ఎమ్మెల్సీసంతోష్ కుమార్

### సన్నిహితుల సూచన మేరకు కాంగ్రెస్‌లోకి

### పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానని వెల్లడి

### మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్



కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్02( మనం న్యూస్): తన మాతృ సంస్థ కాంగ్రెస్ లోమాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్ చేరనున్నారు. శనివారం ఈ మేరకు తన నిర్ణయాన్ని ప్రకటించారు. శాసనమండలి సభ్యుడిగా నాలుగేళ్ల క్రితం అధికార బీఆర్ఎస్ లో చేరిన సంతోష్ కుమార్ పార్టీలోతగినగుర్తింపు,గౌరవంలేదంటూ రాజీనామా చేశారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. సంతోష్ కుమార్ అధికార పార్టీకి రాజీనామా చేయడంతో కాంగ్రెస్, బిజెపిలకు చెందిన ముఖ్య నేతలు ఆయనను తమ పార్టీలోకి ఆహ్వానించారు. తన మిత్రులు సన్నిహితులు, శ్రేయోభిలాషులతో చర్చించిన అనంతరమే ఒక నిర్ణయం తీసుకోవాలని భావించిన సంతోష్ కుమార్ శనివారం ఈ మేరకు ఒక సమావేశం ఏర్పాటు చేశారు.కాంగ్రెస్ ఎంఐఎం, బీఎస్పీ తదితర పార్టీలతో పాటు పట్టణప్రముఖులు ,న్యాయవాదులు పలువురు శనివారం ఈ సమావేశానికి హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ నుండి రాజకీయ జీవితం ప్రారంభించడం, అదే పార్టీలో సుదీర్ఘకాలం కొనసాగడం, జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్ నిర్మాణంలో చేసిన కృషిఇత్యాది అంశాల దృష్ట్యా ఆయన తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరితే బాగుంటుందని అనేకమంది సూచించారు. వారందరి అభిప్రాయాలకు అనుగుణంగా కాంగ్రెస్ లో చేరనున్నట్టు ప్రకటించిన సంతోష్ కుమార్ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియ ముగిసిపోగా, నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల జాబితా వడకట్టే పని నడుస్తోంది. కరీంనగర్ శాసనసభ టికెట్ ఆశిస్తూ పదుల సంఖ్యలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో సంతోష్ కుమార్ తిరిగి పార్టీలోకి చేరడంతో టికెట్ ఎవరికి దక్కుతుందోనన్న ఆసక్తి నెలకొంది.ఈ సమావేశంలో ఎంఐఎం నేత సయ్యద్ వహజుద్దీన్, బీఎస్పీ నేత విశ్వం, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు సమిండ్ల శ్రీనివాస్, కిసాన్ సంఘ్ నేత జోగినపల్లి సంపత్ రావు, రాచకొండ తిరుపతి గౌడ్, మాజీ కౌన్సిలర్ తిరుపతి, నిర్ల ప్రభాకర్, లియాకత్ అలీ, నాగ మోహన్, దేవేందర్ పటేల్, ప్రశాంత్ దీపక్మాదాసు శ్రీనివాస్, దామోదర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలి



వేములవాడ టౌన్, సెప్టెంబర్ 2, (మనం న్యూస్): వేములవాడ మండలంమల్యాల, రామన్నపేట గ్రామ రైతులు శనివారం తిప్పని నరసయ్య ఆధ్వర్యంలో రాబోవు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ కు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూగతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతును రారాజు చేయాలని సంకల్పంతో, ఉచిత విద్యుత్తును ఇచ్చిందని రైతులు గుర్తు చేసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో హమాలి కూడా మా మీద పడలేదని వారు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం 40 కిలోలకు నాలుగు కిలోలు దోపకం జరుగుతుందని వాపోయారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి మల్యాల గ్రామానికి వచ్చింది గుర్తు చేసుకున్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్

## ఆది శ్రీనివాస్ కు మద్దతు తెలిపిన మల్యాల, రామన్నపేట రైతులు

రైతును రారాజు చేయాలని జలయజ్ఞ పథకం తీసుకొచ్చిందని గుర్తు చేసుకున్నారు. 1737 వేల కోట్లు మంజూరు చేశారని గుర్తు చేసుకున్నారు. కొనుగోలు కేంద్రాలు గతంలో మంజూరు చేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేసుకున్నారు. హమాలి డబ్బులు కూడా కాంగ్రెస్ పార్టీ తిరిగి ఇచ్చేదని, ఇప్పుడు హమాలి డబ్బులు రైతులు దగ్గర నుండి తీసుకుంటున్నారని అన్నారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూరైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్ రావాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వారన్నారు. 2500 రూపాయలకు వడ్లు కొనుగోలు చేస్తామని వారు అన్నారు. 24 గంటల కరెంటు యధాతరంగా కొనసాగిస్తామని వారన్నారు. రైతు భరోసా కింద 15 వందల రూపాయలు ఇస్తామని వారన్నారు. భూమిలేని కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని వారన్నారు. రైతును మేల్కొల్పే పార్టీ అంటే కాంగ్రెస్ పార్టీ అని వారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి అధికారులకు తీసుకురావడానికి సాయి శక్తుల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల రామన్నపేట గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతోపాటు చట్టాలు తెలుసుండాలి

## జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్



లక్షెట్టిపేట్, సెప్టెంబర్ 02(మనం న్యూస్): విద్యార్థులకు చదువుతో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి అసదుల్ల షరీఫ్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక గురుకుల బాలికల పాఠశాల / కళాశాలలో విద్యార్థులకు భారత న్యాయ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. చదువులో రాణించి తల్లిదండ్రులు, గురువుల పేర్లు నిలబెట్టాలన్నారు.ముఖ్యంగా జీవితంలో విద్య ప్రాధాన్యత ను గుర్తించి చదివితే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు.చదువుతో పాటు చట్టాలపై అవగాహన పెంచుకుంటేనే ఉత్తమ పౌరులుగా రాణిస్తారని వివరించారు. పండిట్ నెహ్రూ, అంబేద్కర్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని చదవాలని సూచించారు. విద్యార్థులు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.అనంతరం పాఠశాలలో హరితహారం లో భాగంగా న్యాయమూర్తి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్వర్ రావు, న్యాయవాదులు పద్మ,అక్కల శ్రీధర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డ్, జయహో భారత్ అవార్డును అందుకున్న ఆకారపు సుధాకర్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 2, (మనం న్యూస్): గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో సేవలు చేస్తున్న వాత్సల్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆకారపు సుధాకర్ కి ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డు, జయహో భారత్ జాతీయ అవార్డులువరించాయి. శనివారం రాష్ట్ర టెక్స్టైల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ శోభారాణి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్లి రామ్మోహన్, దుమాల శ్రీకాంత్, తోట ఆగయ్య, ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా కోఆర్డినేటర్ రామారావు చేతుల మీదగా ఆకారపు సుధాకర్ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆకారపు సుధాకర్ మాట్లాడుతూ తన సేవలు గుర్తించి, ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానాన్ని కల్పించిన లంబోదర కల్చరల్ అకాడమీ చైర్మన్ కల అశోక్ కి, సేవలకు నసహకరిస్తూ వస్తున్న వాత్సల్య ఫౌండేషన్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.

# స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న పారమిత పాఠశాల విద్యార్థిని

కరీంనగర్,సెప్టెంబర్ 02 (మనం న్యూస్): స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థిని శుభ శ్రీ సాహు చేసిన శాస్త్రీయ ఆవిష్కరణకు గాను స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు 2023 అందుకుంది. శుభ శ్రీ తన గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహు తో పాటు హైదరాబాద్ లోని బిర్లా సైన్స్ సెంటర్ లో డాక్టర్ కె.వి.రావు సైంటిఫిక్ సొసైటీ వారు 1 సెప్టెంబర్ 2023 న నిర్వహించిన అవార్డు ఫంక్షన్ లో ఈ అవార్డును అందుకున్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, హైదరాబాద్ యొక్క డైరెక్టర్ డాక్టర్ పివివిఆర్ శర్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరై ఈ అవార్డుని అందజేశారు. ఈ అవార్డుతో పాటు పదివేల రూపాయల నగదు బహుమతి, సర్టిఫికేట్, ట్రోఫీ ఉన్నాయి. ఏప్రిల్ 8 న హైదరాబాద్ లో డాక్టర్ కె.వి.రావు సైంటిఫిక్ సొసైటీ నిర్వహించిన స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు విజ్ఞాన ప్రదర్శన లో శుభ శ్రీ తన ఆవిష్కరణ అగ్రికల్చరల్ ఎకో ఫ్రెండ్లీ అగ్రో మెషిన్ ను ప్రదర్శించింది. ఈ ప్రదర్శనలో ఆమె ప్రదర్శించిన ప్రాజెక్టు దేశవ్యాప్తంగా పాల్గొనే అన్ని పాఠశాలల్లో సైన్స్ కేటగిరీ కింద ఉత్తమ ప్రాజెక్టుగా ప్రకటించింది మరియు ప్రతిష్టాత్మక స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డుకు ఎంపిక చేయబడింది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ఇ.ప్రసాద్ రావు, డైరెక్టర్లు



ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, వి.యు.యం. ప్రసాద్ , వినోద్ రావు , ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు శుభ శ్రీ ని ప్రత్యేకంగా అభినందించారు.

## భూమిని తల్లిగా పూజించే దేశం భారత దేశం

### నా మట్టి... నా దేశం



శంకరపట్నం, సెప్టెంబర్ 02( మనం న్యూస్): ఆజాది కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఈ నెల సెప్టెంబర్ 1వ తేదీ నుండి అక్టోబర్ 31 వరకు ప్రతి గ్రామం నుండి మట్టిని సేకరించి దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృత వాటిక నిర్మాణ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుదాం అని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోడీ పిలుపు మేరకు ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి అలువెల్లి సమ్మి రెడ్డీ శంకరపట్టనం మండలం మోలంగూర్ వీరభద్ర స్వామి టెంపుల్ లో కలుషణి కి పూజలు నిర్వహించి మరియు గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్ళి మట్టి బియ్యం సేకరించారు,ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య, మండల జనరల్ సెక్రటరీ లు దాసరపు నరేందర్ ,కొయ్యడ అశోక్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు మందాడి జెగ్గరెడ్డీ , ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బిజిలి సరాయ్య, ఎస్సీ మోర్చా మండల జనరల్ సెక్రటరీ సందెల రంజిత్ ,బూత్ అధ్యక్షులు సింగి రెడ్డి కంతరెడ్డి, పొద్దుటురి భాస్కర్ రెడ్డి, తుమ్మ రాజు, బీజేపీ సీనియర్ నాయకులు గొల్లపెల్లి శ్రీనివాస్, రెడ్ల సాంబశివ రెడ్డి పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ సెంటర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 2, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రుచి న్యూట్రిషన్ సెంటర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ మాట్లాడుతూ రుచి న్యూట్రిషన్ సెంటర్ ద్వారా అందిస్తున్న సేవలను సంబంధిత నిర్వాహకుల ద్వారా తెలుసుకున్నారు. నేటి ఆధునిక మానవులు బిజీ ప్రపంచంలో మానవుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపలేకపోతున్నారని, ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ న్యూట్రిషన్ సెంటర్ ద్వారా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మంచి పేరు గడిచి రాబోయే కాలంలో మరిన్ని నూతన శాఖలను ఏర్పరుస్తూ, రుచి న్యూట్రిషన్ సెంటర్ సంస్థ దినదిన అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.

## భూమిని తల్లిగా పూజించే దేశం భారత దేశం మాత్రమే



చిగురుమామిడి, సెప్టెంబర్02( మనం న్యూస్): ఆజాది కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నరెంద్రమోడీ పిలుపు మేరకు చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్ళి మట్టి మరియు బియ్యం సేకరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అద్యక్షులు దుడ్డెల లక్ష్మి నారాయణ,ప్రధాన కార్యదర్శి పైడిపెల్లీ శ్రీనివాస్, కిసాన్ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి వడియల రవీందర్ రెడ్డి,బూత్ అద్యక్షులు గుల్ల సంపత్,ఆఇ మోర్చ మండల నాయకులు పైడిపెల్లీ సతీష్,పోతరవేని సంపత్,రవి ,శ్రీకాంత్, చెవుల సదాశివ,గుల్ల సమ్మయ్య,బట్టు ప్రవీణ్,తౌట్ జనార్ధన్,బద్ది రంజిత్,మీస లింగా స్వామీ,కుర్రే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డు

### జయహో భారత్ జాతీయ అవార్డును అందుకున్న గాలిపెల్లి కుమార్




కరీంనగర్,సెప్టెంబర్ 02( మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల లో జరిగిన ఆస్కార్ బుక్ రికార్డు 776 మంది చిన్నారులతో ఏ ఆర్ రెహమాన్ జాతీయ గీతం పై 17 నిమిషాలు నిత్యం చేసి నృత్యానికి ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డులో పేరు నమోదు చేసుకున్న లంబోదర కల్చర్ అకాడమీ వారి కి అనుగుణంగా గత 12 సంవత్సరాలుగా ఎన్నో రక్తదానం మరియు ఎన్నో సేవలు చేస్తూ వస్తున్న ప్రముఖ సంఘ సేవకులు కుమార్‌కు ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డు మరియు జయహో భారత్ జాతీయ అవార్డును ముఖ్య అతిథిగా రాష్ట్ర టెక్స్టైల్ చైర్మన్ ప్రవీణ్ కుమార్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ శోభారాణి ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియా కోఆర్డినేటర్ రామారావు ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా గాలిపల్లి కుమార్ మాట్లాడుతూ తన సేవలు గుర్తించి ఆస్కార్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానాన్ని కల్పించిన లంబోదర కల్చర్ అకాడమీ చైర్మన్ కళ అశోక్ కు మరియు తను చేస్తున్న సేవలకు నాకు సహకరిస్తూ వస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కళాకారులు, చిన్నారులు పాల్గొన్నారు.

### శ్రీ చైతన్య పాఠశాలలో జయహో భారత్ సంబరాలు




కరీంనగర్, సెప్టెంబ ర్02( మనం న్యూస్): స్థానిక బోయవాడలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా జయహో భారత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రం థాలయం చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి దేశభక్తి చాలా అవసరమని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ పద్మజా మాట్లాడుతూ అకాడమిక్స్ తో పాటు ప్రతి విద్యార్థికి దేశభక్తి మరియు చంద్రయాన్ సక్సెస్ గురించి మరియు ఆదిత్య ఎల్ 1 సక్సెస్ కావాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో చంద్రయాన్ సక్సెస్ ఆదిత్య ఎల్ 1 ప్లకార్డ్ లతో మరియు దేశభక్తి నినాదాలతో తమ దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం జి.లక్ష్మణరావు, ఆర్ఐ రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ సునీల్ కాంత్, సి బ్యాచ్ ఇన్చార్జ్ మహేష్, ఏవో మనోహర్ రెడ్డి, పిఈటి శ్రీకాంత్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరులకు ఓటు హక్కు కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

శంకరపట్నం సెప్టెంబర్02( మనం న్యూస్): జాతీయ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను ఆదేశాలను పాటిస్తూ 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించాలని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్, ఎన్నికల అధికారి లక్ష్మీకిరణ్ బీఎల్ఓలను ఆదేశించారు. శనివారం మండలంలోని కేశవపట్నం, కొత్తగట్టు గ్రామాల్లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి ఓటరు జాబితా పై పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను పాటిస్తూ బీఎల్ఓలు ఓటరు జాబితాలో 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటరు జాబితాలో నమోదు చేస్తూ, ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు పారదర్శకంగా మార్పులు చేసి ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేశవపట్నంలో 6, కొత్తగట్టు 4 పోలింగ్ స్టేషనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి బూతులు అధికారులకు ఎన్నికల నియమ నిబంధనల పై పలు సూచనలు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జోగినపల్లి అనుపమ రావు, ఆర్ఐ కాసం లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వప్న,



కారోబార్ తిరుపతిరావు, బీఎల్వోల సూపర్వైజర్ సైలజ, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతి గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమము

సుల్తానాబాద్,సెప్టెంబర్ 02 మనం న్యూస్ ః సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్‌లో శనివారం జిల్లాస్థాయి గణితశాస్త్ర ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమము ఎర్ర.రమేష్ కోర్స్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధికారి ఏఎమ్ఓ డా.పియం షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో గత సంవత్సరం ఎఫ్ఎల్ఎన్ ప్రోగ్రాం మొదలైనది దానితో ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతిలో చేరిన విద్యార్థులు విద్యార్థులు బాగా చదువుతున్నారు అని కొనియాడారు. ఈ విద్యా సంవత్సరం ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరు నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఉన్నతి





అనే నూతన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని,ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులందరూ కనీస అభ్యసనాస్థాయిలు నేర్చుకోగలరని, గణితశాస్త్రంలో చతుర్విధ ప్రక్రియలు సులభమైన పద్ధతిలో నేర్చుకోవడానికి ఉన్నతి శిక్షణ కార్యక్రమము ఎంతో దోహదపడుతుందని,దీనికి అందరూ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు శిక్షణ తీసుకొని పాఠశాల స్థాయిలో విద్యార్థిని విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జ్ టిఎస్ఎం ఎస్.గ ర్రెపల్లి ప్రిన్సిపల్ ఏ.రఘునాథ్,డిఆర్పిలు పి.శ్రీధర్ రావు,ఎం వేణుగోపాల్‌రెడ్డి,పి హరిప్రసాద్,కే అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్ పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

ముత్తారం,సెప్టెంబర్ 02 మనం న్యూస్ ః ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత ప్రభుత్వ కార్యక్రమాలను సకాలంలో పూర్తిచేయాలని జీవో 58 59 దరఖాస్తుల పరిశీలన ధరణి పోర్టల్ పెండింగ్ పనులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. శనివారం వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై తహసీల్దార్ తో మాట్లాడారు. ధ రణి పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జీవో 58 ప్రకారం 128 చదరపు గజాల లోపు ప్రభుత్వ స్థలాన్ని ఆపుకొని ఇల్లు కట్టుకున్న వారికి ఉచితంగా క్రమబద్ధీకరణ ఆవుతుందన్నారు. జీవో 59 ప్రకారం 126 నుంచి 250 చదరపు గజాల లోపు ప్రభుత్వ భూమిలో ఇల్లు కట్టుకున్న వారికి మార్కెట్ ధరలు 50 శాతం ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా నూతన ఓటర్ దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే దిశగా





పనిచేయాలని అన్నారు. అనంతరం కేశనపల్లి పోలింగ్ స్టేషన్ నంబర్ 272,273 లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బండి రాజేశ్వరి,ఆర్ఐలు రాజిరెడ్డి,శ్రీధర్,జూనియర్ అసిస్టెంట్ మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు నింపిన

# మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి

### జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక

### వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి



జమ్మికుంట  సెప్టెంబర్ 02(మనం న్యూస్): పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్ రాజశేఖరెడ్డి అని జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ అన్నారు.జమ్మికుంట గాంధీ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా 14వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ పేదల జీవితాలలో 108, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ వంటి వాటితో వెలుగులు నింపి సంక్షేమ రథసారథిగా తెలుగు రాజకీయాలలో సుస్థిర స్థానం ఏర్పరుచుకున్న మహనీయుడు వైయస్ఆర్ అని అన్నారు. మాట తప్పని.. మడమ తిప్పని ఆయన నైజం ఎందరో రాజకీయ నాయకులకు పాఠ్యపుస్తకం, క్లిష్ట పరిస్థితుల్లోనూ చెదిరిపోని మీ గుండె బలం అసలు సిసలైన నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు, మహమ్మద్ సజ్జు, ఫ్రాక్షిఐ జిల్లా ఉపాధ్యక్షుడు,ఎండి ఇమ్రాన్,మాజీ మార్కెట్ డైరెక్టర్,ఎండి సలీం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎర్రం సతీష్ రెడ్డి, ముద్దమల్ల రవి, అయోధ్య గౌడ్, ఎగ్గని శ్రీనివాస్,చిట్యాల శంకర్, ప్రభుదాస్, ఎండి పర్వేజ్,చంచల శ్రీనివాస్,మేక మల్ల అశోక్,బండి శంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు,

## పేద ప్రజలకు అన్నదానం



జమ్మికుంట, సెప్టెంబర్02( మనం న్యూస్) కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం జనసేన సైనికులు శివాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పవన్ కళ్యాణ్ అభిమాని రమేష్ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జనసేన సైనికులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న ఎన్నికలలో పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ అత్యధిక సీట్లు గెలిచి పవన్ సీఎం కావాలని ఆ దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజక వర్గం జనసేన సైనికులు ఎల్కపల్లి శివ లారెన్స్ పవనిజం,పారందుల క్రాంతి కుమార్, బైరగొని అరవింద్ గౌడ్,జంపాల పవన్,పోలు సతీష్,డబ్బుట శ్రవణ్,కిరణ్, చందు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

### కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జెల స్వామి



వెల్గటూర్, సెప్టెంబర్ 02(మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని, సోనియా గాంధీ తోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజ్జెల స్వామి పేర్కొన్నారు.శనివారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ఎండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అమలు చేసే డిక్లరేషన్ లను వివరించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని అన్నారు. దళిత బంధు, గృహ లక్ష్మీ పేరుతో దగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్, అఫ్సర్, అశోక్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తిమ్మాపూర్ ఎంపీపీ జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్, సెప్టెంబర్ 2 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కేతిరెడ్డి వనిత-దేవేందర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రజాప్రతి నిధులు, నాయకు లు, పార్టీ శ్రేణులు, అభిమానులు. శనివారం వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి, శుభా కాంక్షలు  తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి,  సర్పంచ్ దుంద్ర నీలమ్మ-రాజయ్య, మహాత్మనగర్ సర్పంచ్ జక్కనీశ్రీవాణి-రవీందర్, ఉప సర్పంచ్ లు కేతిరెడ్డి తిరుపతి రెడ్డి, మడుపు శ్రీనివాస్ రెడ్డి, మొగిలి పాలెం ఎంపిటిసి పాశం తిలక్ ప్రియ-అశోక్ రెడ్డి, నాయకులు కోయడ మురళి, నాయిని వెంకట రెడ్డి, భూమి రెడ్డి, పారునంది జలపతి, ప్రభాకర్ రెడ్డి, సత్తిరెడ్డి, పాపిరెడ్డి, రామంచ రామిరెడ్డి, వావిలాల విజయ్ రెడ్డి, బుర్ర రవి, కేడిఆర్ యువసేన సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## నిశ్శబ్దాన్ని వీడండి

## షీ టీమ్స్‌కు ఫిర్యాదు చేయండి

### నగర పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు

కరీంనగర్‌క్రైం, సెప్టెంబర్02( మనం న్యూస్): ప్రత్యక్షంగా గాని లేదా పరోక్షంగా గాని సోషల్ మీడియాలో ఫోటోలు ఉన్నాయంటూ వేధింపులకు గురి చేసిన భయపడకుండా షీ టీమ్స్ కీ ఫిర్యాదు చేయాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు మహిళలకు సూచించారు. శనివారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ముఖ్యంగా మైనర్ బాలికలు కాలేజ్ అమ్మాయిలు చదువుకున్న వారు ప్రేమ పేరుతో మోసాలకు గురవుతున్నారు వారి యొక్క ఫోటోలను వీడియోలను రహస్యంగా చిత్రీకరించి అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తున్నారని వాటిని సోషల్ మీడియాల్లో పెడతానని భయపెడుతూ వారిని లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. బాలికలు యువతులు ప్రేమ పేరుతో మోసపోవద్దని, చదువుకునేయుక్త వయసులో ఉండే స్నేహం పేరుతో ప్రలోబాలకు, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని కరీంనగర్ పోలీస్ కమిషనర్ తెలిపారు.  కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న 10 మీ టీమ్స్ బృందాలు బాలికలు, మహిళల రక్షణకై నిరంతరం నిఘా ఉంచుతున్నాయని తెలిపారు. ఆకతాయిల పట్ల కరీంనగర్ షీ టీమ్స్ కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాయి అని తెలిపారు.  ఆగస్టు నెలలో వివిధ రకాలా వేధింపులకు పాల్పడుతున్న పోకిరిలపై 2 క్రిమినల్ కేసులు, 11 మంది పై పెట్టి కేసులు, 20 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి తీవ్రంగా హెచ్చరించడంతో పాటు కోర్టు యందు హాజరు పరచామని తెలిపారు. షీ టీమ్స్ కి ఫిర్యాదు చేయాలంటే 8712670759 ఫోన్ చేసి లేదా వాట్సాప్ మెసేజ్ చేసినా 100 డయల్ చేసినాగాని, క్యూర్‌కోడ్ ద్వారా గాని హ్యాక్‌హై ద్వారా ఫిర్యాదులు   స్వీకరించబడునన్నారు.

## భారస పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి వలసలు షురూ



మంచిర్యాల,01, సెప్టెంబర్( మనం న్యూస్ ) :అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటం తో రాజకీయ పార్టీలు దూకుడు పెంచాయి. ఒకపార్టీ నుంచి ఇంకో పార్టీ లోకి వలసలు షురూ అయ్యాయి. శుక్రవారం మంచిర్యాల పట్టణం లో కాంగ్రెస్ పార్టీ లోకిమాజీ ఎన్. ఎస్. యు. ఐ.టౌన్ ప్రెసిడెంట్, మాజీ యూత్ కాంగ్రెస్ మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు, భారాసా పార్టీ నుండి 5వ వార్డ్ కు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీచేసిన సుద్దమల్ల అశోక్ తేజ బారాసా పార్టీకిరాజీనామా చేసి మాజీ ఎమ్మెల్సీ  కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు  ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం చేరారు. ముందుగా 200 మంది యువకులతో పట్టణములో బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగాప్రేమ్ సాగర్ రావు  నివాసానికి చేరుకొని వారంతా కాంగ్రెస్ పార్టీలో చేఱారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఇతర నాయకులు, కార్యకర్తలు కూడాపాల్గొన్నారు.

## బిజెపి నాయకులు రాజిరెడ్డి

## పరామర్శించిన గడ్డం నాగరాజు

శంకరపట్నం సెప్టెంబర్02( మనం న్యూస్):  శంకరపట్నం మండలం అంబాలపూర్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిజెపి మండల ఉపాధ్యక్షులు  కాంతల రాజిరెడ్డి ని  బిజెపి మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు శనివారం పరామర్శించారు.  ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు పలకల రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, ఎంపీటీసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శులు సంపత్, నరేందర్ ,మండల కార్యదర్శి వడ్లకొండ రాజేందర్, యువ మోర్చా అధ్యక్షులు బుడిగే నరేష్ ,ఎస్టీ మోర్చా అధ్యక్షులు బిజిలి సారయ్య, బూత్ అధ్యక్షులు వీరబాబు, పాల్గొన్నారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

# అవినీతి ఎమ్మెల్యేలను గద్దెదించే వరకు పోరాడండి

### పార్టీ శ్రేణులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డిల పిలుపు



బోధన్ సెప్టెంబర్ 02,(మనం న్యూస్ ): చేవెళ్లలో నిర్వహించిన ప్రజా గర్జన సభలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ద్వారా బిజెపి ,బిఆర్ఎస్ పార్టీల చీకటి స్నేహం బట్టబయలైందని ఆ పార్టీల వెన్నులో వణుకు పుట్టిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుంటున్న తీరును చూసి ఓర్వలేక కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నీటి మూటలంటు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 99శాతం హామీలను అమలు చేసిందని, ముఖ్యంగా కోటి 30 లక్షల మంది మహిళలకు 2000 రూపాయల ఆర్థిక సహయం, గృహ భాగ్య ద్వారా పేద కుటుంబాలకు 10 కిలోల బియ్యం పంపిణి ,గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం కల్పించిందని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ఎమ్మెల్యేలను అక్రమాలకు పాల్పడే విధంగా ప్రోత్సాహిస్తున్నాడని,ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోని సహజ వనరులైన ఇసుక మొరం,కంకరను దోచుకునే విధంగా కేసీఆర్ ఎమ్మెల్యేలకు స్వేచ్ఛ ఇచ్చాడని అన్నారు. జిల్లాలో ఒక పెద్ద అవినీతి ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది కేవలం షకీల్ అని,మళ్లీ మూడో సారి కూడా షకీల్ కు బోధన్ నియోజకవర్గ నుండి టికెట్ ఇవ్వడం అంటే నియోజకవర్గాన్ని దోచుకొమ్మని కేసీఆర్ షకిల్ కు చెప్పినట్టే అని అన్నారు.ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో సుదర్శన్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో ఉన్న ఐదు ఎమ్మెల్యే సీట్లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని,4000 నిరుద్యోగ బృతి ఇస్తామని,ఆసరా పెన్షన్ 4000 రూపాయలు ఇస్తామని,ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని అన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేద ప్రజల ఆరోగ్యానికి 5 లక్షల రూపాయలు అందిస్తామని ,అదేవి. దంగా రాబోయే కాలంలో ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ డిక్లరేషన్ ద్వారా అందరికీ సమాన న్యాయం చేస్తామని అన్నారు. బోధన్ ఎమ్మెల్యే రైస్,ఇసుక దందా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతి రెడీ రాజ రెడ్డి,బోధన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, ఎడపల్లీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పులి శ్రీనివాస్,బోధన్ టౌన్ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హరికాంత్ చారి,గణపతి రెడ్డి,ఎక్స్ జెడ్పీటీసీ రమేష్, ఎస్సి సెల్ అధ్యక్షులు,మాజీ యూత్ కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి,జిల్లా జనరల్ సెక్రెటరీ గంగాధర్ గౌడ్,సంజీవ్ రెడ్డి,మైనార్టీ ప్రెసిడెంట్ కలీం,తలారి నవీన్,జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్ బడు,లింగం,ఇనాయత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ బాస్ రూటే వేరు

### -గులాబీ బాస్ వ్యూహం మార్చారు.

### -ఎక్కడి నుంచి పోటీ చేస్తాడు బాస్..?

### ప్రతిపక్ష పార్టీల నాయకులలో ఆందోళన



నిజామాబాద్/కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 02(మనం న్యూస్)గులాబీ బాస్ రూటే వేరు.... ఎప్పుడు ఎక్కడ నుంచి పోటీ చేస్తారో తెలియని విధంగా ఉందని ప్రతిపక్ష పార్టీల నాయకులలో రోజురోజుకు ఆందోళన గురిచేస్తుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఓ సారి మహబూబ్ నగర్, మరోసారి కరీంనగర్, ప్రస్తుతం కామారెడ్డి. గద్వేల్ తో పాటు కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించడం వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులకు తలనొప్పిగా మారిందని భావించవచ్చు. నిజానికి కామారెడ్డి నుంచి పోటీకి కారణం ఏంటి.? సర్వేలు కేసీఆర్ ఆలోచనలను మార్చాయా? కేసీఆర్ స్కెచ్ వెనుక దాగిన ఉన్న రహస్యం ఏంటి? లెట్స్ వాచ్ స్టోరీ. కేసీఆర్ కామారెడ్డి నుంచి బరిలో దిగేందుకు కారణమేంటి.?గులాబీ బాస్ స్కెచ్ ఏంటి.?సిఎం కేసీఆర్ వ్యూహం వెనుక ఉన్న దాగివున్న రహస్యం ఇదేనా?
మహబూబ్ నగర్, కరీంనగర్, ఇప్పుడు కామారెడ్డి జిల్లా మీద సీఎం కేసీఆర్ ఫోకస్ పెట్టడం జరిగింది.కామారెడ్డి లో పోటీ వల్ల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సీఎం కేసీఆర్ ప్రభావం ఉంటుందని విశ్లేషకులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు అంచనా వేసుకుంటున్నారు.కామారెడ్డి జిల్లా పై నెగిటివ్ గాకొన్నాళ్ల నుంచి వచ్చిన ప్రచారానికి కేసీఆర్ తెర దించారు. అవును నిజమే అని కామారెడ్డి జిల్లా నుండి ప్రజలు కరాఖండుగా చెప్పేస్తున్నారు. గులాబీ బాస్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్నానని స్పష్టం చేశారు. అటు గద్వాల్ ఇటు కామారెడ్డి రెండు నియోజకవర్గాల నుంచి బరిలో ఉండబోతున్నారు. అయితే సీఎం కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు అనేక కారణాలున్నాయంటున్నారు. గతంలో కంటే ఈసారి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో వ్యతిరేకత ఉన్నదన్న భావనలో ఉన్నారు. గులాబీ బాస్. సర్వేల ఆధారంగా సీఎం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని సమాచారం. ఇదివరకే గంప గోవర్ధన్ కామారెడ్డి నుంచి నాలుగు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. గత కొంత కాలంగా కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ తీరుపై ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా పెరిగిందనీ. గమనించిన గులాబీ బాస్. మరోవైపు ఎక్కడా లేని విధంగా కామారెడ్డి కేంద్రంగా బిజెపి, కాంగ్రెస్ పార్టీలు వివిధ ప్రజా సమస్యలపై పోరాటం చేశారని ఇది ప్రభుత్వానికి సైతం తలనొప్పి తెచ్చే విదంగా మారింది. కామారెడ్డి టౌన్ ప్లానింగ్ అంశం రచ్చకు దారి తీసిందనీ... దీన్ని బిజెపి, కాంగ్రెస్ లు అనుకూలంగా మార్చుకోవడం జరిగిందని స్పష్టంగా బిఆర్ఎస్ బాస్ గమనించినట్లు తెలుస్తుంది. కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజెపి లు కాస్త పట్టు సాధించాయనీ పక్కనే ఉన్న ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి లైన్ క్లియర్ గా ఉందని, అటు బాన్సువాడలో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గత ఎన్నికల్లో తక్కువ మెజార్టీ తో గెలిచారనీ ఆ విషయంపై పార్టీ ముఖ్య నాయకులతో కేసీఆర్ బాస్ రహస్యంగా మంతనాలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం.ఇక జుక్కల్ లోను పార్టీకి కొంత వ్యతిరేకత ఉందనీ కామారెడ్డి జిల్లాలో ఉన్న నియోజకవర్గ ఎమ్మెల్యేలపై వచ్చిన వ్యతిరేకతను పూడుస్తాలంటే కచ్చితంగా స్వయంగా సీఎం కేసీఆర్ రంగంలోకి దిగితే కామారెడ్డి జిల్లాలోని 4 నియోజక వర్గాల్లో ప్రభావం తో పాటు గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని భావిస్తున్నారు. అదేవిధంగా స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావే కామారెడ్డి నియోజకవర్గ నుంచి పోటీ చేశారని తెలిసిన మరో క్షణం నుంచి ఇటు ఎల్లారెడ్డి, జుక్కల్ బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యేలతో పాటు కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. దీంతో కామారెడ్డి నియోజకవర్గంలోని సుమారు 18 గ్రామాలు టిఆర్ఎస్ పార్టీకే ఓటు వేస్తామని గ్రామ గ్రామాలు తీర్మానం చేయడం వ్యతిరేక పార్టీ నాయకుల గుండెలో దడ పుట్టు కొస్తున్నట్లు, స్పష్టంగా తెలుస్తుంది. ఈ గులాబి బాస్ కెసిఆర్ కామారెడ్డి జిల్లా నుంచి పోటీ చేయడం వల్లమరో వైపు ఇటు నిజామాబాద్ జిల్లాకు కూడా బూస్ట్ వస్తుందని పార్టీ నాయకులతో పాటు ప్రజలు భావిస్తున్నారు. ఒకప్పుడు నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచు కోటలా ఉండేదనీ 2014 సంవత్సరంలో బిఆరెస్ పార్టీ నిజామాబాద్ జిల్లాను క్లిన్ స్వీప్ చేసిందనీ, 2018 సంవత్సరంలోనూ అదే రిజల్ట్ రిపీట్ అయ్యింది. అయితే 2018 లో అభ్యర్థులపై వ్యతిరేకత ఉన్నప్పటికీ సీఎం కేసీఆర్ కటౌట్, నాటి ఎంపీ కల్వకుంట్ల కవిత చరిష్మాతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు గెలిచారు. అయితే ఈ సారి సర్వేల్లో గతంలో కంటే అభ్యర్థుల్లో భారీ వ్యత్యాసం కనిపించినట్లు రిపోర్టులు వచ్చాయనీ , ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో 5 నియోజకవర్గాల్లో బిఆరెస్ అభ్యర్థులపై వ్యతిరేకత రాకుండా ఉండేందుకు మరో వైపు ఇటు జిల్లాలో కొంత బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పుంజుకున్నాయనీ తెలుస్తుంది. కేసీఆర్ అటు కామారెడ్డిలో పోటీ చేస్తే ఇటు పక్కనే ఉన్న నిజామాబాద్ జిల్లాపై కూడా ఎఫెక్ట్ పడుతుందనీ నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తే కచ్చితంగా కామారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి చెందడం ఖాయమని ముందుగానే గ్రామ గ్రామాలలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. అంతేకాకుండా ఓటర్లు ముందుగానే కెసిఆర్ కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని గల్లీ గల్లీ వాడా వాడా గ్రామ గ్రామాలలో అధిక సంఖ్యలో తీర్మానాల వెలువ వ్యతిరేక పార్టీ నాయకులకు ఆందోళనకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఏది చేసినా తాను చేసే నియోజకవర్గం పక్కనే ఉన్న నియోజకవర్గాలకుకేసీఆర్ చరిష్మా కలిసి వస్తుందని భావిస్తున్నారు. కామారెడ్డిలో పోటీ చేసేందుకు గులాబి బాస్ డిసైడ్ అయ్యారన్నది విశ్లేషకుల భావన స్పష్టంగా కనిపిస్తుంది.మరోవైపు నిజామాబాద్ జిల్లాలో గతంలో పార్లమెంట్ స్థానంలో సొంత కూతురు కల్వకుంట్ల కవిత ఓటమి పాలవటం కూడా ఓ కారణంగా చెప్పుకుంటున్నారు .వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నుంచి కల్వకుంట్ల కవిత బరిలోకి దిగుతుందని కూడా స్పష్టం చేశారు. దీంతో కామారెడ్డి నుంచి కేసీఆర్ ఎమ్మెల్యేగా గెలిస్తే... కవితకు కూడా కలసి వస్తుందన్న భావనలో ఉంది బీఆరెస్ అధిష్టానం. ఎందుకంటే జాతీయ స్థాయిలో టీఆరెస్ పార్టీ బిఆరెస్ గా మారడంతో జాతీయ స్థాయిలో కేసీఆర్ కు కల్వకుంట్ల కవిత తోడు గా ఉంటుందనీ చెప్పవచ్చు. ఈ ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో బిజెపి, కాంగ్రెస్ లు బలంగా ఉన్న నేపథ్యంలో కేసీఆర్ కామారెడ్డి నుంచి బరిలోకి దిగేందుకు డిసైడ్ అయ్యారని స్పష్టంగా తెలుస్తోంది. ఏదేమైనా కెసిఆర్ కామారెడ్డి నియోజకవర్గ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటన రావడంతో కెసిఆర్ కు విరుద్ధంగా పోటీ చేసేందుకు వివిధ పార్టీల నాయకులు బరిలో దిగేందుకు వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తుంది. బిఆర్ఎస్ పార్టీ బాస్ తీరువేరు అని, కెసిఆర్ ఏది చేసినా పక్కగా పకడ్బందీగా చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. ఇక చూడాలి మరి కామారెడ్డి నియోజకవర్గంలో ఎవరెవరు పోటీ చేస్తారో..... ఎవరెవరికి ఎన్ని ఓట్లు వస్తాయో వేచి చూడాల్సిందే మరి.

### స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

# నోట్ బుక్స్ పంపిణీ

బోధన్ సెప్టెంబర్02,(మనం న్యూస్) సొసైటీ ఫర్ ఆల్ ఇన్ నీడ్ సొసైటీ తరపున నర్సాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.నర్సాపూర్ ప్రభుత్వ పాఠశాల తరపున సొసైటీ ప్రతినిధులు శివారెడ్డి, ప్రకాష్ లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ ఆల్ ఇన్ నీడ్ అసోసియేషన్ మెంబర్ అంతయ్య,రిటైర్డ్ టీచర్ శివరెడ్డి, స్కూల్ హెడ్ మాస్టర్ గంగాధర్, ఎస్టీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ జాదవ్ ప్రవీణ్ నాయక్, ,అంగన్ వాడి టీచర్ విజయ,పుష్ప లత,మేనకా తది తరులు పాల్గొన్నారు.



# పక్క రాష్ట్రం మహారాష్ట్రలో రైతుకంట రక్తకన్నీరు

### తెలంగాణ రైతన్నల కళ్ళల్లో మాత్రం ఆనందం తాండవిస్తోంది

### బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్



బోధన్ సెప్టెంబర్ 2 (మనం న్యూస్): తమ పాలనలో దేశానికి మంచి రోజులు వచ్చాయని గొప్పలు చెబుతున్న బిజెపి పాలకులు బిజెపి ప్రభుత్వం ఉన్న పక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో రైతుల చేత రక్త కన్నీరు పెట్టిస్తున్నారని, అదే సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రైతన్నల కళ్ళల్లో ఆనందం తాండవిస్తుందని రైతన్నలు ఈ తేడా గమనించాలని ఎమ్మెల్యే షకీల్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడారు.తొమ్మిదిన్నరేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు లక్షలాది కోట్ల రూపాయల లబ్ధి సంక్షేమ పథకాల రూపంలో చేకూర్చి దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు.గొప్పగా చెప్పుకోవడానికి కనీసం ఒక్క పథకం కూడా లేని కాంగ్రెస్ ,బిజెపి పార్టీలు తెలంగాణలో అధికారం కోసం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతున్నాయని అన్నారు. తమ రాష్ట్రంలో కేవలం 200 పెన్షన్ ఇస్తున్న పార్టీలు తెలంగాణలో మాత్రం 4వేల పెన్షన్ ఎలా ఇస్తాయని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయానా రైతు కావడంతో రైతుల బాధలు తెలుసు కాబట్టి రైతులకు అత్యవసరమైన మౌలిక సదుపాయాలు ఉచితంగా 24 గంటల కరెంటు,గిడ్డంగులు,పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి నేరుగా రైతు ఖాతాలలో డబ్బులు వేసి రైతులు తలెత్తుకొని బతికేలా చేశారని అన్నారు.అంతేకాక రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలతో రైతులు అప్పుల పాలు కాకుండా కడుపులో పెట్టి చూసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇంత చేస్తుంటే ప్రతిపక్షాలు కళ్ళు ఉండి కబోదుల్లా మాట్లాడుతున్నారని అన్నారు. వందలాది ఎకరాలు ఉన్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుబంధు డబ్బులు తీసుకోవడం లేదా అని అన్నారు.

**బిజెపి నాయకుల పై సెటైర్లు.... మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డికి కితాబు....**

పాపం బోధన్ బిజెపి నాయకుల ఫిఫ్టీ ఫిఫ్టీ ఆశ చూస్తే బాధగా ఉందని ఎమ్మెల్యే షకీల్ అన్నారు. బోధన్ బిజెపి టికెట్ ఎవరికి వరిస్తుందో తెలియని అయోమయం లోపల ఉన్న, పైకి మాత్రం టికెట్ ఎవరికి వచ్చిన కలిసి పని చేస్తామని మేకపోతు గాంభీర్యంతో ఉన్నారని వారిని చూస్తే జాలిగా ఉందని వ్యంగ్యాస్త్రాలు విసిరారు.. బిజెపి, కాంగ్రెస్ నాయకులు వందలాది ఎకరాల భూమికి లక్షలాది రూపాయలు రైతుబంధు ద్వారా లబ్ధి పొందుతూ కేసీఆర్ ను విమర్శిస్తున్నారని అన్నారు. నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే రైతుబంధు ద్వారా పొందిన లబ్ధిని తిరిగి పేదవారికి పంచాలని సవాల్ విసిరారు.బిజెపి నాయకుడు మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరం రైతుబంధు ద్వారా లబ్ధి పొందుతున్నాడని వీరి చిట్టా మొత్తం తన దగ్గర ఉందని త్వరలోనే వీరి బండారం మీడియా ద్వారా బట్టబయలు చేస్తానని అన్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి తన హయాంలో బోధన్ నియోజకవర్గ మైనారిటీల కోసం చాలా చేశారని సుదర్శన్ రెడ్డిని ఈ విషయంలో మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నానని కితాబిచ్చారు.

**సొంత పార్టీ నాయకులకు స్ట్రాంగ్ వార్నింగ్....**

నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు బీసీ బందు, మైనారిటీ బందు, దళిత బంధు, కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారుల నుండి తమ పార్టీ నాయకులు కొంతమంది డబ్బులు ఆశించడం తన దృష్టికి వచ్చిందని ఇలాంటి పనులను తాను క్షమించబోనని అన్నారు. నాయకులు ఎంతటి వారైనా ఇలాంటి చర్యలు తన దృష్టికి వస్తే పార్టీ నుండి సస్పెండ్ చేసి,అవసరమైతే వారిపై పోలీసు కేసు పెట్టించడానికి కూడా వెనుకాడనని హెచ్చరించారు. కార్యకర్తలు తమ అస్తిత్వానికి పెద్దపీటవేయాలని ఇలాంటి చిల్లర పనులు చేసి పార్టీ పరువును, తన పరువును తీసి పార్టీకి చెడ్డ పేరు తేవద్దని ఘాటుగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ రజిత ఎల్లయ్య యాదవ్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ విఅర్ దేశాయ్, డిసిసిబి డైరెక్టర్ గిర్ధవార్ గంగారెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, బోధన్ తహసిల్దార్ గంగాధర్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ్,బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారం,పట్టణ మైనారిటీ అధ్యక్షుడు ఎన్ఆర్ఐ బాబా, సాతాపూర్ సర్పంచ్ వెకార్ పాష,మౌలానా,బోధన్ పిఎసిఎస్ చైర్మన్ ఉద్మిర్ లక్ష్మణ్, ఎడపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీరామ్,ఎంపీటీసీలు వనజ, పద్మ, అల్లే జనార్ధన్ నియోజకవర్గ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ చూపిన పోస్ట్ మాస్టర్‌కు సన్మానం



భీంగల్ సెప్టెంబర్ 2 : (మనం న్యూస్): తెలంగాణ సర్కిల్ లో తపాలా శాఖ ద్వారా ఖాతాల ఓపెనింగ్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఎస్కె. అప్సర్ ను శాలువా తో సన్మానించారు.భీంగల్ మండలం పిప్రి గ్రామానికి చెందిన బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ తపాలా శాఖ ద్వారా తెలంగాణ సర్కిల్ లోనే ఎక్కువ మొత్తం లో పొదుపు ఖాతాలను ఓపెన్ చేయించారు.

ఈ మేరకు ఆర్మూర్ హెడ్ పోస్ట్ ఆఫీస్ ను తెలంగాణ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కే. ప్రకాష్ శనివారం సందర్శిం చారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీపీఎమ్ ను అభినందించారు. పూల మాల, శాలువా తో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీపీఎమ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి విధి నిర్వహణ లో భాగంగా పోస్టల్ డెలివరీ, నగదు బదిలీ, కొత్త ఖాతాల ఓపెనింగ్, ఇన్సూరెన్స్ తో పాటు తపాలా శాఖ ద్వారా అందజేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సూపరిండెంట్ ఎన్. అనిల్ కుమార్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్మూర్ సురేఖ, ఆర్మూర్ హెడ్ పోస్ట మాస్టర్ అజయ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవ్ టీజింగ్ చేస్తే షీ టీంకు సమాచారం ఇవ్వాలి



ఆర్మూర్ సెప్టెంబర్ 2 (మనం న్యూస్ )ఎవరైనా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈవ్ టీజింగ్ చేసినా షీ టీంకు సమాచారం ఇవ్వాలని షీ టీం కానిస్టేబుళ్లు, విగ్నేష్, సుమతి అన్నారు. మైనారిటీ గర్ల్స్ కాలేజ్ అండ్ స్కూల్ పెర్కిట్ మరియు ఆర్మూర్ నందు సైబర్ క్రైమ్ గురించి విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు, ఉద్యోగినిలు, మహిళలు ఈవ్టీజింగ్, వేధింపులకు గురైతే పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన షీ టీంకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన మహిళలు, విద్యార్థినిల పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈవ్ టీజింగ్‌కు గురయ్యేవారు భయపడకుండా సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తామన్నారు.షీ టీం నెంబర్ 8712659795కు, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ ద్వారా షీ టీం వారికి ఫిర్యాదు చేసే విధానాన్ని మహిళలకు వివరించారు. అనంతరం షీ టీం కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, నహీదా ఫిర్దోస్ మరియు అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.